## మూగజీవాలకు సేవలు అందించాలి

### -జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్

**పాపన్నపేట, నవంబరు 15, ప్రభాతవార్త:**
మూగజీవాలకు సమర్థవంతమైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. శనివారం ఆయన మండల పరిధిలోని ఎల్లాపూర్‌లో పశు వైద్యశాలను సందర్శించారు. వైద్య సేవలు, మందుల స్టాకులు, హాజరు పట్టిక పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి పశువుల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. వైద్య సిబ్బంది సమయ పాలన పాటించాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని ఆదేశించారు. పాడి రైతులకు తగిన సూచనలు ఇస్తుండాలని తెలిపారు. హాస్పిటల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఆయన వెంట వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త



## ఆర్టీసి బస్సు ఢీకొని ఒకరు మృతి

**కొండపాక, నవంబర్ 15, ప్రభాతవార్త:**
ఆర్టీసి బస్సు ఆక్టివా బండిని వెనకవైపు నుండి ఢీకొట్టగా ఒకరు మృతిచెందిన సంఘటన రాజీవ్ రహదారిపై కుకునూరుపల్లి గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు.. అదేగ్రామానికి చెందిన న్యాలపోగుల నాగరాజు(30) రోజు మాదిరిగా తన షాపును ఓపెన్ చేయడానికి ఉదయం ఇంటినుండి బయలుదేరి సిద్ధిపేట వైపునుండి గ్రామంలోకి యూటర్న్ తీసుకుంటుండగా అదే సమయంలో సిద్ధిపేట నుండి హైదరాబాద్ వైపు వెళ్తున్న సిద్ధిపేట డిపోకు చెందిన ఆర్టీసి బస్సు అతి వేగంగా వచ్చి ద్విచక్రవాహనాన్ని బలంగా ఢీకొట్టింది. దీంతో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న నాగరాజు కిందపడిపోగా తల వెనకభాగంలో గాయమయింది. అది గమనించిన కుటుంబ సభ్యులు గజ్వేల్ ఆసుపత్రికి చికిత్సకోసం తరలించగా అక్కడ పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతిచెందాడని తెలిపినట్లు వారుతెలిపారు. నాగరాజు కుకునూర్‌పల్లి బస్‌స్టాప్‌వద్ద నాగ హెయిర్‌సెలూన్ నడుపుతున్నాడన్నారు. మృతుని భార్య పుణ్యవతి ఫిర్యాదుమేరకు కేసు నమోదుచేసుకొని దర్యాప్తుచేస్తున్నట్లు కుకునూరుపల్లి ఎస్సై శ్రీనివాస్ తెలిపారు.

## హైందవ సంస్కృతిలో గోసేవకు అత్యంత ప్రాధాన్యం

### -సువర్ణభారతి గోశాల వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ పశర్లపాటి బంగారయ్యశర్మ



గోశాలలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

**జోగిపేట, నవంబరు 15, ప్రభాతవార్త:**
హైందవ సంస్కృతిలో గోవులకు వేటికీలేనంత ప్రాముఖ్యత ఉందని, అందుకని గోసేవ చేయటమనేది మహాభాగ్యంగా భావించాలని సువర్ణభారతి గోశాల వ్యవస్థాపకులు, ప్రవచనకర్త బ్రహ్మశ్రీ పశర్లపాటి బంగారయ్యశర్మ అన్నారు. శుక్రవవారం జోగిపేటలోని శ్రీకృష్ణగోశాల తృతీయ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమాలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై గోవుల ప్రాధాన్యతను భక్తులకు వివరించారు. అంతకుముందు ఉదయం వైదిక అగ్నిహోత్రం, గోపూజ, గోదానం, గోకళ్యాణం, ఆధ్యాత్మిక ప్రవచన కార్యక్రమాలు నిర్వహించారు. ఈకార్యక్రమాలకు జోగిపేటనుంచి మాత్రమేకాకుండా చుట్టుపక్కల ప్రాంతాలనుంచి భారీ సంఖ్యలో భక్తులు హాజరయ్యారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు

### -సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి
### -అధికారులను ఆదేశించిన సిపి విజయ్‌కుమార్



కొడకండ్ల రాజీవ్ రహదారిపై ప్రమాద స్థలాన్ని పరిశీలిస్తున్న సిపి విజయ్‌కుమార్

**గజ్వేల్, నవంబరు 15, ప్రభాతవార్త:**
రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేకచర్యలు చేపట్టడం జరుగుతుందని సిద్దిపేట పోలీస్ కమిషనర్ విజయ్‌కుమార్ తెలిపారు. గత ఆరునెలల నుండి కొడకండ్ల రాజీవ్ రహదారిపై తరచూ ఏదో ఒక ప్రమాదం జరగడంతో కొడకండ్ల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మదునాల శ్రీనివాస్ సిద్దిపేట పోలీస్ కమిషనర్ విజయ్‌కుమార్‌కు సమాచారం అందించారు. ఈ విషయంపై స్పందించిన సిపి విజయ్‌కుమార్ శనివారం కొడకండ్ల రాజీవ్ రహదారి పక్కనే ఉన్న పాఠశాల వద్దకు చేరుకొని పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు. రాకపోకలు ఎక్కువగా ఉండే ఈ ప్రాంతంలో చిన్నపిల్లల భద్రతదృష్ట్యా తక్షణమే చర్యలుతీసుకోవాల్సిన అవసరాన్ని గుర్తించారు. కమిషనర్ సంబంధిత అధికారులకు రోడ్డు భద్రతాచర్యలు చేపట్టాలని, రోడ్డుపక్కన వేగంపరిమితి బోర్డులను, హెచ్చరిక సూచికలు, స్టాపర్స్ ఏర్పాటుచేయాలని, ట్రాఫిక్ సిబ్బందిని నియమించాలని పోలీసులకు ఆదేశించారు. ఉదయం, సాయంత్రం పాఠశాల సమయంలో ఒక కానిస్టేబుల్‌ను పెట్టాలని సూచించారు. పిల్లల ప్రాణభద్రత కోసం ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ పోలీస్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్ళినందుకు గ్రామస్థులు అభినందించారు.

## తాత్కాలిక ఆనందానికి జీవితాలు నాశనం చేసుకోవద్దు

### -గజ్వేల్ డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ ముత్యంరాజు



పాన్‌షాపులో నార్కోటిక్ డాగ్‌తో తనిఖీ చేస్తున్న దృశ్యం

**గజ్వేల్ టౌన్, నవంబరు 15, ప్రభాతవార్త:**
యువత తాత్కాలిక ఆనందం కోసం మత్తుపదార్థాలకు బానిసలై జీవితాలు నాశనం చేసుకోవద్దని గజ్వేల్ డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ ముత్యంరాజు అన్నారు. జిల్లా పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు శనివారం గజ్వేల్ పట్టణంలోని మార్కెట్, ఓల్డ్‌మార్కెట్, పాన్‌షాప్స్, టీకొట్లు, కిరాణాషాపులతోపాటు తదితర అనుమానాస్పద ప్రదేశాలలో నార్కోటిక్ డాగ్స్‌తో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ ముత్యంరాజు మాట్లాడుతూ గంజాయి, ఇతర మత్తుపదార్థాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటుచేయడం జరిగిందని, గంజాయిరహిత జిల్లాగురించి ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ఈవిషయానికి సంబంధించి డయల్ 100 లేదా తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో టోల్‌ఫ్రీ నెం.1908కు సమాచారం అందించాలని తెలిపారు. కార్యక్రమంలో డాగ్ స్క్వాడ్ సిబ్బంది అజయ్‌కుమార్, రమేష్, పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు నారాయణఖేడ్‌కు బస్సుయాత్ర

**నారాయణఖేడ్, నవంబరు 15, ప్రభాతవార్త:**
సిపిఐపార్టీ 100 సంవత్సరాలు ఉత్సవ సంబరాలు సందర్భంగా ఈనెల 16న నారాయణఖేడ్‌కు బస్సుయాత్ర వస్తుంది అని సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఎన్.ఆనంద్ తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 26న ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభను ఉద్దేశించి రాష్ట్రవ్యాప్తంగా బస్సుయాత్రను నిర్వహించి సిపిఐ పార్టీ ఇంటింటా గొంతును తీసుకెళ్లడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. ఇదే సందర్భంగా రేపు నారాయణఖేడ్‌లో బస్సుయాత్ర నిర్వహించడం జరుగుతుంది అని ప్రతి ఒక్కరూ సిపిఐపార్టీ శతాబ్ది ఉత్సవాలు నిర్వహించుకోవాలని పార్టీనిర్ణయం మేరకు రాష్ట్రవ్యాప్తంగా బస్సుజాతర నిర్వహించుకోవడం జరుగుతుంది. ఇంటికి ఒకమనిషి ఊరుకోబండి అనే పద్ధతిలో రాష్ట్రవ్యాప్తంగా పార్టీ కార్యక్రమాలు నిర్వహించుకుంటూ ఈయాత్ర కొనసాగుతుందని అన్నారు. బస్సుయాత్రకి పార్టీకార్యకర్తలు, నాయకులు సానుభూతిపరులు, శ్రేయోభిలాషులు స్వాగతంపలికి అంబేద్కర్ చౌక్ వద్ద సమావేశం విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐపార్టీ నాయకులు చిరంజీవి అశోక్ సతీష్ ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యంలో అభివృద్ధి

### -ఆత్మ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి

**గుమ్మడిదల, నవంబరు 15, ప్రభాతవార్త:**
గుమ్మడిదల మండలం కొత్తపల్లి గ్రామంలో ఎస్‌సి కాలనీలో భూమిపూజ చేసి సిసి రోడ్డు నిర్మాణానికి పనులు ప్రారంభించిన పటాన్‌చెరు డివిజన్ ఆత్మకమిటీ చైర్మన్ కొత్తపల్లి శ్రీనివాస్‌రెడ్డి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చాకలి చంద్రయ్య, మాజీ ఉపసర్పంచ్ విజయకుమార్, కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు లింగయ్య, హనుమంత్‌రెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఆగం రాజు, నీరుడి నర్సింలు, గ్రామపెద్దలు, గ్రామప్రజలు, సాలె వెంకటేశం, నీరుడు పోచయ్య, లక్ష్మాపురం రాములు, తోలు ఎల్లయ్య, బద్దునాయక్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా చెరువుల్లో చేపపిల్లల పంపిణీ

### -ఈయేడు 26వేల చెరువుల్లో 84కోట్ల చేపపిల్లలు
### -10కోట్ల రొయ్యపిల్లల పంపిణీ
### -రాష్ట్ర పశుసంవర్ధకశాఖ మంత్రి వాకిటి శ్రీహరి



చెరువులో చేపపిల్లలను వదులుతున్న మంత్రులు శ్రీహరి, ప్రభాకర్‌గౌడ్

**హుస్నాబాద్‌రూరల్, నవంబరు 15, ప్రభాతవార్త:**
రాష్ట్రవ్యాప్తంగా చెరువుల్లో నాణ్యమైన చేపపిల్లలను పంపిణీచేయడం జరుగుతుందని, ఈయేడు 26వేల చెరువుల్లో 84కోట్ల చేపపిల్లలు, 10కోట్ల రొయ్యపిల్లలు వదలడం జరుగుతుందని పశుసంవర్ధకశాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ఎల్లమ్మ చెరువులో శనివారం రూ.5.17లక్షల విలువలగల 3లక్షల చేపపిల్లలను మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్, ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్‌తో కలిసి వదిలి, మాట్లాడారు. చేపపిల్లల పంపిణీ పారదర్శకంగా ఉండేలా చెరువులవద్ద సైన్‌బోర్డులు ఏర్పాటుచేయాలని ఆదేశించారు. హుస్నాబాద్‌లో మత్స్యసంపద మరింత అభివృద్ధి చెందేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మత్స్యశాఖకు సిఎం రూ.123కోట్లు కేటాయించారని దీనికి మంత్రి ప్రభాకర్‌గౌడ్ ఎంతో సహకరించారని తెలిపారు. గతంలో చేపపిల్లల పంపిణీలో అవకతవకలు జరిగాయని ఈసారి ఏచేప దాని సైజ్, అవి ఎన్ని చేపపిల్లలు అని తెలిపేలా పారదర్శకతకోసం చెరువులవద్ద సైన్‌బోర్డులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. మత్స్య సంపదపై రాష్ట్రంలో 5లక్షలమంది మత్స్యకారుల కుటుంబాలు ఆధారపడి ఉన్నాయని వారి అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందన్నారు. చేపల ఉత్పత్తి కేంద్రాలను గణనీయంగా పెంచి ఇతర ప్రాంతాలకు సరఫరా చేసేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. అత్యాధునిక సదుపాయాలతో ఫిష్ మార్కెట్లు ఏర్పాటుచేయడం జరుగుతుందన్నారు. మత్స్యకారులకు కోటి 40లక్షలతో బీమాపాలసీ తీసుకురావడం జరిగిందన్నారు.

మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ మాట్లాడుతూ హుస్నాబాద్‌లో పశువైద్యశాల ఆధునీకరణ, చేపల మార్కెట్, స్టోరేజ్ సెంటర్, పాల శీతలీకరణ కేంద్రం ఏర్పాటుచేస్తామన్నారు. హుస్నాబాద్ టూరిజంగా అభివృద్ధిచేసి మత్స్యసంపద ద్వారా ఆర్థిక వృద్ధి సాధించేలా చర్యలుచేపట్టడం జరుగుతుందన్నారు. ఎల్లమ్మ చెరువులో ఉచిత చేపపిల్లల పంపిణీ ద్వారా 253మంది మత్స్యకారుల కుటుంబాలకు లబ్ది చేకూరుతుందన్నారు. నియోజకవర్గంలోని 165 చెరువులకుగానూ 38లక్షల 92వేల ఉచిత చేపపిల్లలు విడుదల చేయనున్నట్లు వివరించారు. 4,144మంది మత్స్యకారులకుటుంబాలకు లాభం జరుగుతుందన్నారు. గురుకులాల్లో మటన్, చికెన్‌లాగా చేపలుకూడా మెనూలో ఉండేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హైమావతి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ లింగమూర్తి, హుస్నాబాద్ ఎఎంసి చైర్మన్ తిరుపతిరెడ్డి, కోహెడ ఎఎంసి చైర్మన్ నిర్మలాజయరాజ్, సింగిల్ విండో చైర్మన్ శివయ్య, మత్స్య సహకార సంఘం నాయకులు, అధికారులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

### -శ్రీకొమురవెల్లి మల్లికార్జునస్వామి కళ్యాణం, జాతర
### -స్వామివారి కళ్యాణం అంగరంగవైభవంగా నిర్వహించాలి
### -జిల్లా కలెక్టర్ కె.హైమావతి




సమన్వయ సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ హైమావతి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి**
**కొమురవెల్లి, నవంబరు 15, ప్రభాతవార్త:**
శ్రీకొమురవెల్లిమల్లికార్జునస్వామి కళ్యాణం, జాతర బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కె.హైమావతి అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్‌లో శనివారం కొమురవెల్లి శ్రీమల్లికార్జునస్వామివారి కళ్యాణం, జాతర బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శ్రీమల్లికార్జునస్వామి దేవాలయంలో డిసెంబరు 14న స్వామివారి కళ్యాణం నిర్వహించడం జరుగుతుందన్నారు. స్వామివారి కళ్యాణం అనంతరం 2026 జనవరి 18 నుంచి మార్చి 16వరకు ప్రతి ఆదివారం, బుధవారం స్వామివారిజాతర అత్యంతవైభవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. జాతరకు జిల్లా నుంచే కాకుండా ఇతర జిల్లాలతో పాటు ఇతర రాష్ట్రాలు, హైదారాబాద్, సికింద్రాబాద్ నుంచి అధికసంఖ్యలో భక్తులు వస్తారని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సంబంధితశాఖ అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలన్నారు. జాతర జరిగేసమయంలో అన్నిశాఖలకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈసారి మేడారంజాతర సైతం ఉన్నందున అక్కడికి వెళ్లే భక్తులు లేదా అక్కడి నుంచి దర్శనం చేసుకొనివచ్చే భక్తులు మల్లన్న దర్శనానికి వచ్చే అవకాశం ఉన్నందున, భక్తులసంఖ్య పెరిగే అవకాశం ఉన్నందున, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిసి కెమెరాలు ఏర్పాటు చేసి మానిటరింగ్ చేయాలన్నారు. పార్కింగ్, బ్యారికేడింగ్ చేసి భక్తులరద్దీని కంట్రోల్ చేయాలన్నారు. పోలీసు కంట్రోల్‌రూమ్‌లో మైకుల ద్వారా అవసరమైన విషయాలను అనౌన్స్ చేయాలని, లడ్డు కౌంటర్‌లను మరింత పెంచి భక్తులు ఒకేచోట గుమికూడకుండా చూడాలన్నారు. దర్శనానికి వచ్చే భక్తులకు అన్నదానం సమయంలో రద్దీకలుగకుండా వివిధ ప్రాంతాలలో అన్నదానం చేయాలన్నారు. శాశ్వత మరుగుదొడ్ల నిర్మాణ, సిసి రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. పంచాయతీరాజ్ ద్వారా నిర్మాణంలో ఉన్న వివిధనిర్మాణాలను ఈనెలాఖరులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యుత్ సమస్యలు తలెత్తకుండా, ప్రమాదాలు జరగకుండా చూడాలన్నారు. అవసరమైన ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. వైద్య సేవల కోసం మెడికల్ క్యాంప్‌లను ఏర్పాటుచేసి 24 గంటలు అందుబాటులో ఉండాలన్నారు. అంబులెన్స్‌ను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. జాతర జరిగే సమయంలో పారిశుధ్య పనులు చాలా ముఖ్యమన్నారు. తాగునీటి సమస్యరాకుండా చూసుకోవాలన్నారు. మద్యం అమ్మకాలు జరగకుండా చూడాలన్నారు. అగ్నిమాపకయంత్రాలు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, అడిషనల్ డిసిపి అడ్మిన్ కుశాల్కర్, ఎసిపి సదానందం, ఆలయ ఈవో టంకాల వెంకటేష్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాసమూర్తి, డిఎంఅండ్‌హెచ్‌ఓ ధనరాజ్, డిపివో వినయ్‌కుమార్, ఆలయ ఎఈవో బుద్ది శ్రీనివాస్, ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్, వివిధశాఖలకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ట్యాగ్ చేసిన మిల్లులకే ధాన్యం తరలించాలి

### -జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

**పాపన్నపేట, నవంబరు 15, ప్రభాతవార్త:**
ధాన్యం డబ్బులు చెల్లింపులలో మరింత వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. శనివారం మండల కేంద్రమైన పాపన్నపేట ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహసీల్దార్ సతీష్‌తోకలిసి పరిశీలించారు. కేంద్రానికి ఇప్పటివరకు వచ్చిన ధాన్యం ఎంత? అందులో ఎంతమేరకు కొనుగోలుచేసారు? ఇంకా తేమశాతం రావాల్సిన ధాన్యం ఎంత ఉంది? కొనుగోలు పూర్తయిన ధాన్యం వివరాలు ఆన్లైన్‌లో నమోదుచేసారా? లేదా? అలాగే కొనుగోలు అయిన ధాన్యం ట్యాగ్ చేసిన మిల్లులకి తరలిస్తున్నారా? లేదా? అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈఖరీఫ్ సీజన్‌కి సంబంధించి ధాన్యం డబ్బుల చెల్లింపులలో మరింత వేగంపెంచి ముందుకుపోవాలని తెలిపారు. గత సంవత్సరం ఇదేనెలలో 10,185మంది రైతులనుంచి 61,231.960 మెట్రిక్‌టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి 4.71కోట్ల రూపాయలను చెల్లించగా, ప్రస్తుత సీజన్‌కి ఇప్పటివరకు 27,252మంది రైతుల నుండి 1,14,077.960 మెట్రిక్‌టన్నుల ధాన్యాన్ని కొనుగోలుచేసి 102.84కోట్ల చెల్లింపులు జరిగాయన్నారు. తేమశాతం వచ్చి కొనుగోలుకు సిద్ధంగా ఉన్న ధాన్యం కొనుగోలు వేగవంతంగా జరగాలన్నారు. అదేవిధంగా కొనుగోలుకు సంబంధించిన రిజిస్టర్‌లన్నీ పక్కాగానిర్వహించాలన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేలా స్పెషల్ ఇన్స్పెక్షన్ టీంను నియమించి పర్యవేక్షణ చేసేలా తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కొనుగోలు కేంద్ర నిర్వాహకులు, రైతులు తదితరులు ఉన్నారు.

# కార్డన్ సెర్చ్‌లో ఎయిర్ గన్ పట్టివేత

### -38 ఆటోలు, బైకులు, కార్లు స్వాధీనం



కార్డెన్ సెర్చ్‌లో ఇంట్లో దొరికిన ఎయిర్ గన్‌ను పరిశీలిస్తున్న డిఎస్‌పి

**జహీరాబాద్, నవంబరు 15, ప్రభాతవార్త:**
పట్టణ శివారులోని భరత్‌నగర్ కాలనీలో శనివారం ఉదయం డిఎస్‌పి సైదానాయక్ ఆధ్వర్యంలో పోలీసులు కమ్యూనిటీ కాంట్రాక్ట్ ప్రోగ్రాం (కార్డెన్ సెర్చ్) నిర్వహించారు. కాలనీలో సరైన పత్రాలు లేని 14 ఆటోలను, 32 బైకులను, రెండు కార్లను పోలీసులు స్వా ధీనం చేసుకున్నారు. ఓ ఇంట్లో అక్రమంగా ఉన్న ఓ ఎయిర్ గన్‌తో పాటు రెండు దుప్పి కొమ్ములను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా డిఎస్‌పి సైదానాయక్ మాట్లాడుతూ ప్రజల భద్రత కొరకే పోలీసులు కార్డెన్ సెర్చ్ చేశారన్నారు. ఆయా కంపెనీలలో పని చేసే కార్మికులకు ఇతర వ్యక్తులకు గుర్తింపు పత్రాలు లేకుండా తమ ఇళ్లను అద్దెకు ఇవ్వకూడదని కాలనీ వాసులకు సూచించారు. కాలనీలో అక్రమంగా నివాసం ఉంటున్న వారి సమాచారాన్ని పోలీసులకు చేరవేయాలన్నారు. కార్యక్రమంలో సంగా రెడ్డి డిఎస్‌పి వెంకటేశ్వర్లు, జహీరాబాద్ పట్టణ సిఐ శివలింగం, పట్టణ, రూరల్ ఎస్‌ఐలు కె. వినయ్‌కుమార్, ఎం.కాశీనాథ్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా మట్టి, ఇసుక తరలిస్తే కఠినచర్యలు

### -తహసీల్దార్ సహదేవ్



అదుపులోకి తీసుకున్న లారీ

**చిలిపిచెడ్, నవంబరు 15, ప్రభాతవార్త:**
చిలిపిచేడ్ మండలంలోని మంజీరానది, చెరువుల్లో అనుమతులు లేకుండా మట్టి, ఇసుక తరలించే వారిపై చట్టప్రకారం కఠినచర్యలు తీసుకుంటామని తహసీల్దార్ సహదేవ్, ఆర్ఐ సునీల్‌సింగ్‌చౌహాన్ హెచ్చరించారు. గురువారం రాత్రి చండూరు శివారులోని మంజీరానదిలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను రెవెన్యూ అధికారులు పట్టుకున్నారు. సోమక్కపేట శివారు సామ్లా తండాలోని ప్రభుత్వభూమి నుంచి మట్టినితరలిస్తున్న టిప్పర్‌ను ఆర్ఐ సునీల్ చౌహాన్ పట్టుకున్నారు. ట్రాక్టర్ యజమాని చండూరుకు చెందిన సంద్రు గంగయ్యకు రూ.10వేలు, ఫైజాబాద్ తండాకు చెందిన రవికి రూ.15వేలు జరిమానా వేసినట్లు తెలిపారు. అనుమతిలేకుండా ఇసుక, మట్టినితరలిస్తే క్రిమినల్ కేసులు నమోదుచేస్తామని తహసీల్దార్ హెచ్చరించారు.

## సంస్కృతీసంప్రదాయాలు కాపాడాలి

**కంగ్టి, నవంబరు 15, ప్రభాతవార్త:**

కంగ్టిమండలం రాజారాంతండాలో భవాని సేవాలాల్‌మహారాజ్ ఆలయం 10వ వార్షికోత్సవాలు శనివారం ఉదయం ప్రారంభమయ్యాయి. బంజారా కాశీ మహారాష్ట్రలోని ఎమ్మెల్సీ పౌరాదేవి పీఠాధిపతి ఆరాధ్యగురువు బాబు సింగ్‌మహారాజ్ తండాను సందర్శించారు. వేడుకలు ఆయన నేతృత్వంలో జరుగుతున్నాయి. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత సంస్కృతిని కాపాడాలని అన్నారు. దేశానికి వెన్నెముక రైతు అని, చాలామంది గిరిజనులు వ్యవసాయాన్ని నమ్ముకొని జీవిస్తున్నారని, బాగా పంటలను పండించి ఆర్థిక ఆదాయం పెంచుకోవాలని అన్నారు. బిక్కు మహారాజ్ గిరిజనసంప్రదాయ పద్ధతిలో ఆధ్యాత్మికభజనలు చేశారు. కార్యక్రమంలో తండావాసులు బాబుసింగ్‌మహారాజ్ పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాల ఆకస్మికతనిఖీ



కళాశాలను తనిఖీ చేస్తున్న డిఐఈవో రవీందర్‌రెడ్డి

**చిన్నకోడూరు, నవంబరు 15, ప్రభాతవార్త:**

చిన్నకోడూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను డిఐఈవో రవీందర్‌రెడ్డి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కళాశాలలోని అడ్మిషన్, విద్యార్థుల హాజరు రిజిస్టర్స్, యూనిట్ టెస్ట్‌లకు సంబంధించిన మార్కులను పరిశీలించారు. అర్థ సంవత్సర పరీక్షలు జరుగుతున్న తీరు స్టడీ అవర్స్‌ని ప్రత్యక్షంగా సమీక్షచేశారు. అనంతరం ఆధ్యాపకులతో సమావేశం నిర్వహించి ఇంటర్ కమిషన్ ఆదేశానుసారంగా 90రోజుల ప్రణాళిక, బిల్డింగ్ మరమ్మతు పనులను, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అండర్-19 నేషనల్ ఫుట్‌బాల్ టీమ్‌కు సెలెక్ట్ అయిన చైతన్యశ్రీని, జిల్లాస్థాయి క్రికెట్ ప్రాబబుల్స్‌కి ఎన్నికైన మహావీరును కళాశాల టాపర్లను అభినందించారు. కార్య క్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్, ఆధ్యాపకులు ప్రసాద్, వెంకటకృష్ణ, నాగేందర్, అనిల్, కృష్ణ, కనకయ్య, స్వామి, సాయి పాల్గొన్నారు.

## జల్‌జంగిల్, జమీన్‌తత్వానికి పునాదివేసిన సారథి భగవాన్ బిర్సా ముండా

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**

భగవాన్ బిర్సా ముండా, బ్రిటీష్ దోపిడీ, మతమార్పిడులపై అగ్నిజ్వాలగా లేచిన ఆదివాసీ మహావీరుడని...జల జంగిల్, జమీన్ తత్వానికి పునాది వేసిన సారథి అని ఎబివిపి రాష్ట్ర వనవాసి కో-కన్వీనర్ గుగులోతు పరశురామ్‌నాయక్ అన్నారు. ఎబివిపి సిద్దిపేటశాఖ ఆధ్వర్యంలో శనివారం భగవాన్ బిర్సా ముండా 150 జయంతి సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మెదక్‌విభాగ్ సంఘన మంత్రి లక్ష్మణ్, సిద్దిపేట, మెదక్ జిల్లాల సంఘటన మంత్రి లక్ష్మీపతి, జిల్లా కన్వీనర్ సావుల ఆదిత్య, మెదక్ విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ భాను, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాలికల ఉన్నత పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

**సిద్దిపేట అర్బన్, నవంబరు 15, ప్రభాతవార్త:**

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నతపాఠశాలలో శనివారం స్వయం పరిపాలనా దినోత్సవం పాఠశాల హెచ్ఎం ఎన్.మనోహర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పాఠశాలలోని 130మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు విద్యాబోధన చేశారు. డిఈవో ఎల్లంకి శ్రీనివాస్‌రెడ్డి కార్యక్రమంలో పాల్గొని స్వయంపాలనలో పాల్గొన్న విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో పిడి సుజాత, సీనియర్ టీచర్ బాలసరస్వతి, స్టాఫ్ సెక్రటరీ ఉదయశ్రీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. స్వయంపాలనలో ప్రతిభకనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.

## చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

**-విష్ణు విద్యాసంస్థల చైర్మన్ కె.వి విష్ణురాజు**

**నర్సాపూర్, నవంబరు 15, ప్రభాతవార్త:**

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని శ్రీవిష్ణు విద్యాసంస్థల చైర్మన్ కెవి.విష్ణురాజు పేర్కొన్నారు. శనివారం నర్సాపూర్ పట్టణ సమీపంలోని బివిఆర్ఐటి ఇంజనీరింగ్ కళాశాలలోగల విష్ణు ఉన్నతపాఠశాల ఆధ్వర్యంలో బిహెచ్ఇఎల్ క్లస్టర్ స్థాయి వాలీబాల్ పోటీలు ఘనంగా జరిగాయి. ఈ వాలీబాల్ పోటీలకు శ్రీవిష్ణు విద్యాసంస్థల చైర్మన్ కెవి.విష్ణురాజు, వైస్ రవిచంద్రన్ రాజ్‌గోపాల్‌లు హాజరయ్యారు. ఈసందర్భంగా విష్ణు విద్యాసంస్థల చైర్మన్ కెవి.విష్ణురాజు జ్యోతి ప్రజ్వలన చేసి బివిఆర్ఐటి కళాశాల వ్యవస్థాపకులు బివి.రాజు చిత్రపటానికి పూలమాలలు సమర్పించి ఈ వాలీబాల్ పోటీలను ప్రారంభించారు. ఈ క్లస్టర్ వాలీబాల్ పోటీల్లో క్లస్టర్ స్థాయి నుండి 25 పాఠశాలల నుండి సుమారు 275మంది విద్యార్థులు పాల్గొన్నారు. విజేతలైన వారికి కళాశాల డైరెక్టర్ డాక్టర్ లక్ష్మీప్రసాద్ చేతుల మీదుగా ట్రోఫీలను అందజేశారు. కార్యక్రమంలో శ్రీవిష్ణు విద్యాసంస్థల చైర్మన్ కెవి.విష్ణు రాజు, వైస్‌చైర్మన్ రవిచంద్రన్ రాజగోపాల్‌తోపాటు వైఫర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమేష్, కళాశాల మేనేజర్ బాపిరాజు, ఏవో సురేష్, విష్ణు ఉన్నతపాఠశాల ప్రిన్సిపాల్ నాగజ్యోతి, వైస్ ప్రిన్సిపల్ విశ్వనాథ్, వ్యాయామ ఉపాధ్యాయులు వెంకటేష్, రమేష్ క్రీడాకారులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నాచగిరిలో ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

**వర్గల్, నవంబరు 15, ప్రభాతవార్త:**

కార్తీకమాసం పురస్కరించుకొని మండలపరిధి నాచగిరి శ్రీలక్ష్మీనృసింహస్వామి క్షేత్రంలో జరుగుతున్న కార్యక్రమాల్లో భాగంగా శనివారం హైద్రాబాద్ శ్రీవాగ్దేవి వైదికకళ నిత్య సంస్కృతి వారిచే సుమారు 50మంది పిల్లలుచేసిన భరతనాట్యం, కూచిపూడి మొదలగు నృత్యాలు విశేషంగా అకట్టుకున్నాయి. ఈ సందర్భంగా నృత్యాలుచేసిన పిల్లలకు ఆలయ కమిటీ చైర్మన్ పల్లెర్ల రవీందర్‌గుప్తా, కార్యనిర్వహణాధికారి విజయరామారావులు ప్రశంసాపత్రాలు అందజేయడంతో పాటు నిర్వాహకులను స్వామివారి శేష వస్త్రంతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో నాయకం శ్రీనివాస్, ధర్మకర్తలు, సిబ్బంది, అర్చకులు పాల్గొన్నారు.

## రాజ్యాంగానికి విరుద్ధంగా శ్రమశక్తి నీతి లేబర్ పాలసీ

**-సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అతిమేల మానిక్, పి.పాండురంగారెడ్డి**

**పటాన్‌చెరు, నవంబరు 15, ప్రభాతవార్త:**

శ్రమశక్తి నీతి 2025 లేబర్ పాలసీ కార్మికులకు వ్యతిరేకంగా ఉందని, పెట్టుబడుదారుల ప్రయోజనాలకోసమే కేంద్రప్రభుత్వం దీనిని తీసుకొస్తుందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అతిమేల మానిక్, పి.పాండురంగారెడ్డి కేంద్రప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. శనివారం పటాన్‌చెరు పట్టణంలోని శ్రామికభవన్‌లో శ్రమశక్తి నీతి 2025 నూతనలేబర్ పాలసీపైన సిఐటియు ఆధ్వర్యంలో సెమినార్ నిర్వహించారు. ఈ సెమినార్‌లో యూనియన్ జనరల్ సెక్రెటరీ మదన్‌రెడ్డి, నాయకులుమూర్తి, గణపతి, మహేష్, సీతారాం, తదితరులు పాల్గొన్నారు.

## శాంతిభద్రతల పరిరక్షణకు కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం

**పటాన్‌చెరు, నవంబరు 15, ప్రభాతవార్త:**

సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్‌పంకజ్ ఆదేశాలమేరకు శాంతిభద్రతలే ప్రథమకర్తవ్యముగా భావించి, ప్రజాశాంతికి భంగంకలిగించే ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, చట్టవ్యతిరేక కార్యకలాపాలు జరగకుండా కమ్యూనిటీ కాంటాక్ట్, నాకాబందీవంటి కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తున్నామని పటాన్‌చెరు డిఎస్పీ ప్రభాకర్ అన్నారు. ఇందులో భాగంగానే జిల్లా ఎస్పీ ఆదేశానుసారం పటాన్‌చెరు పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉన్న రామేశ్వరంబండ వీకర్ సెక్షన్ కాలనీ, రామేశ్వరంబండ గ్రామంలో ఇతర జిల్లాలకు, రాష్ట్రాలకుచెందిన వలసదారులు అధికసంఖ్యలో నివాసం ఉంటున్నారని, తెల్లవారుఝామున కార్డాన్‌సెర్చ్ చేపట్టారు. సెర్చ్‌లో గతంలో నేరచరిత్రగల నలుగురు వ్యక్తులను గుర్తించడం జరిగిందన్నారు. 62 మోటార్‌సైకిళ్లు, 17ఆటోలు, ఒకకారు స్వాధీనం చేసుకొని, 15వాహనాలకు జరిమానా, 17వాహనాల పెండింగ్‌చలాన్లు క్లియర్ చేయించడం జరిగిందని డిఎస్పీ తెలిపారు. కార్యక్రమంలో పటాన్‌చెరు సిఐ వినాయకరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌ఆర్‌ఈజిఎస్ కార్యాలయంలో ప్రజలకు మేలు

**-కార్యాలయం ప్రారంభోత్సవంలో సుభాష్‌రెడ్డి**

**చౌటకూరు, నవంబరు 15, ప్రభాతవార్త:**

మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామి పథకం (ఎన్ఆర్ఈజిఎస్) కార్యాలయం ఏర్పాటుతో ప్రజలకు ఎంతోమేలు జరుగుతుందని ఎంపిపి మాజీ అధ్యక్షులు సుభాష్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రమైన చౌటకూరులో ఎన్ఆర్ఈజిఎస్ కార్యాలయాన్ని ఎంపిపి మాజీ అధ్యక్షులు సుభాష్‌రెడ్డి డిఆర్‌డిఏ అదనపు ప్రాజెక్టు అధికారి బాలరాజ్‌తో కలిసి ప్రారంభించి ప్రసంగించారు. చౌటకూరు మండలం ఏర్పాటయ్యాక ప్రభుత్వ కార్యాలయాలు ఒకొక్కటి ఏర్పాటుకావడం ఆనందంగా ఉందన్నారు. కార్యాలయంనుంచి మండలంలోని ఆయాగ్రామాలకుచెందిన ప్రజలకు సాంకేతిక, క్షేత్రస్థాయి సహాయకులు ప్రజలకు సేవలిందిస్తారన్నారు. ఈపాటికే చౌటకూరులో తహసీల్దార్, ఎంపిపి కార్యాలయాలు కొనసాగుతున్నాయని గుర్తుచేశారు. ప్రభుత్వ కార్యాలయాలు ఒకే ప్రాంగణంలో నిర్మించేందుకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సి.దామోదర్ రాజనర్సింహ సుముఖత వ్యక్తంచేశారని ఆనందం వ్యక్తంచేశారు.

**ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ...**



ఎన్‌ఆర్‌ఈజీఎస్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎంపిపి మాజీ అధ్యక్షులు సుభాష్‌రెడ్డి

చౌటకూరు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఎంపిపి మాజీ అధ్యక్షులు భూమిపూజా కార్యక్రమాలు నిర్వహించి చౌటకూరు నుంచి కొన్యాల వరకు రోడ్డుపనులను పరిశీలించారు. కార్యక్రమంలో తహసీల్దార్ నామాల కిష్టయ్య, ఎంపిడిఓ శంకర్, పిఆర్ డిఈఈ కృష్ణ, ఏఈ శశికుమార్, ఎంపిఓ సువర్ణ, ఏపిఓ రాజ్‌కుమార్, ఏఈఓ ప్రవీణ కారోబార్ జాఫర్, కాంగ్రెస్ నాయకులు రాఫ్పల్లి రామచంద్రారెడ్డి, గండన్నగారి శ్రీనివాస్ రెడ్డి, అందోల్ కృష్ణ, ప్రభు, శేఖర్‌రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మల్లికార్జున్‌రెడ్డి, రాంరెడ్డి, రామాగౌడ్, వర్కల రమేష్, కైసర్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లికార్జున్‌నగర్‌లో బస్తీదర్శన్

**-సమస్యలు తెలుసుకున్న కార్పొరేటర్**



కాలనీలో బస్తీదర్శన్‌లో పాల్గొన్న కార్పొరేటర్ పుష్పనగేష్

**రామచంద్రాపురం, నవంబరు 15, ప్రభాతవార్త:**

రామచంద్రాపురం డివిజన్‌పరిధిలోని మల్లికార్జున్‌నగర్ కాలనీలో శనివారం బస్తీదర్శన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యుల బూరుగడ్డ పుష్పనగేష్ జిహెచ్ఎంసి అధికారులతోకలిసి కాలనీలోపర్యటించి ప్రజలకు ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా కార్పొరేటర్ పుష్పనగేష్ మాట్లాడుతూ కాలనీలో డ్రైనేజి సమస్యను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కాలనీవాసులకు కార్పొరేటర్ హామి చేశారు. కాలనీలో రోడ్ల మరమ్మతులు, నూతన సిసిరోడ్ల ఏర్పాటు చేస్తామన్నారు. పలు ప్రదేశాల్లో రోడ్లు గుంతలమయంగామారాయని, ఐఆర్డీశాఖద్వారా గుంతలనుపూడ్చించి, నీరు నిల్వ ఉండకుండా చూడాలని అధికారులను కార్పొరేటర్ ఆదేశించారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు రఘురాంరెడ్డి, విఠల్, బాల్‌రెడ్డి, బలరాం, అరుణ్‌సింగ్, శాంతారాం, కాశీనాథ్, కిష్టయ్య, బాగయ్య, బసవరాజు, వెంకటేశ్వర్లు, నర్సింహగౌడ్, శేఖర్‌రెడ్డి, నరేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం

**-జూనియర్ సివిల్ జడ్జ్ ఎం.హేమలత**

**నర్సాపూర్, నవంబరు 15, ప్రభాతవార్త:**

ప్రత్యేక లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం పొందవచ్చని అదేవిధంగా లోక్ అదాలత్ తీర్పు అంతిమ తీర్పు అని జూనియర్ సివిల్ జడ్జ్, మండల్ లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్ నర్సాపూర్ ఎం.హేమలత పేర్కొన్నారు. శనివారం నర్సాపూర్ కోర్ట్ లో మండల్ లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆర్.రాఘవేందర్, ప్రభుత్వ సహాయ న్యాయవాది పి.సుధాకర్, నర్సాపూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు జి.శ్రీనివాస్ గౌడ్, లీగల్ సర్వీస్ న్యాయవాది బి.స్వరూపరాణి, లీగల్ సర్వీస్ బెంచ్ మెంబర్ న్యాయవాది మధుశ్రీశర్మ, సీనియర్ న్యాయవాది ఆర్.శ్రీనివాస్ రెడ్డి, న్యాయవాది జె.రవినాయక్, జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు సూపరింటెండెంట్ ఎంఎల్.సూర్యప్రకాష్, లీగల్‌సర్వీస్ సిబ్బంది, కోర్టు కానిస్టేబుల్స్, కక్షిదారులు పాల్గొన్నారు.

## సంస్థాగత బలానికి సభ్యత్వం తప్పనిసరి

**-టిఎన్జీవోస్, ఎస్‌డబ్ల్యుఓ ఫోరం అధ్యక్షులు శేషాచారి**

**నర్సాపూర్, నవంబరు 15, ప్రభాతవార్త:**

సంస్థాగత బలం కోసం సభ్యత్వం తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని టిఎన్జీవోస్ నర్సాపూర్‌యూనిట్ అధ్యక్షులు, ఎస్‌డబ్ల్యుఓ అధ్యక్షులు శేషాచారి అన్నారు. ఈమేరకు తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల జిల్లా ఫోరం ఆధ్వర్యంలో ఆన్లైన్ సభ్యత్వ నమోదు కార్యక్రమం శరవేగంగా కొనసాగుతుంది. కార్యదర్శులు ఆన్లైన్లో సభ్యత్వ నమోదును పొందాలని కార్యదర్శుల ఫోరం జిల్లా కార్యదర్శి కాయితి సంతోష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి టిఎన్జీవోస్ నర్సాపూర్ యూనిట్ అధ్యక్షులు ఎస్‌డబ్ల్యుఓ ఫోరం అధ్యక్షులు శేషచారి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయన సభ్యత్వనమోదు కార్యక్రమాన్ని పరిశీలించి సభ్యత్వనమోదు కార్డులను అందజేశారు. కార్యక్రమంలో నర్సాపూర్, శివంపేట మండలాల పంచాయితీ కార్యదర్శులు పాతూరి రవి, ప్రవీణ్, శ్రీనివాస్, దేవేందర్, చంద్రశేఖర్, బషీర్, జి.రమేష్, ఎ.సంతోష్‌కుమార్, జె.రాఘవేంద్ర, ప్రమోద్, యుగంధర్, రాజు, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ విద్యాసంస్థలకు ధీటుగా ప్రభుత్వ గురుకుల పాఠశాలలు

**-రాష్ట్ర మైనార్టీ గురుకుల కార్యదర్శి షఫీఉల్లా**

**గజ్వేల్, నవంబరు 15, ప్రభాతవార్త:**

ప్రైవేట్ విద్యాసంస్థలకు ధీటుగా ప్రభుత్వ గురుకుల పాఠశాలలో అత్యుత్తమ విద్యను అందిస్తున్నట్లు రాష్ట్ర మైనార్టీ గురుకులకార్యదర్శి షఫీఉల్లా పేర్కొన్నారు. శనివారం ప్రజ్ఞాపూర్‌లోని మైనార్టీ గురుకుల పాఠశాలను సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు చదువుకుంటేనే కుటుంబం, సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. అనంతరం హాస్టల్, తరగతి గదులను పరిశీలించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాల విద్యార్థులు షఫీఉల్లాను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిఐఓ నాగలక్ష్మి, రీజినల్ కో-ఆర్డినేటర్ బహుమతి, హజ్ కమిటీ సభ్యులు జాఫర్‌ఖాన్, మాజీ జిల్లా కాంగ్రెస్ మైనార్టీ అధ్యక్షుడు సమీర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బిల్లుల చెల్లింపులో సాగుతున్న రగడ

**అధికారాన్ని అడ్డుపెట్టుకుని ఇష్టానుసారంగా బిల్లుల చెల్లింపు..?**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**

అన్నిరంగాలలో అభివృద్ధిచెంది జాతీయస్థాయిలో పేరుగాంచిన సిద్దిపేట మున్సిపాలిటీ ఆదాయానికి గండికొట్టడానికి ఓప్రధాన అధికారి విశ్వప్రయత్నం చేస్తున్నట్లు ఆరోపణలు ఘాటుగా వినిపిస్తున్నాయి. మున్సిపాలిటీలో పాలకవర్గం అజామాయిషీ లేకపోవడంతో ఆ అధికారి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నట్లు తెలుస్తుంది. నిబంధనలకు విరుద్ధంగా తన కనుసైగల్లో పని చేసే సంస్థకు 33వేలమంది ప్రజలకు 60రోజులపాటు సమాచారం చేరవేయడానికి కాంట్రాక్టు ఇచ్చి ప్రజాధనాన్ని అందినకాడికి అప్పగించడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే గత ప్రభుత్వ హయాంలో నిర్వహించిన తెలంగాణ సమైక్యత వజ్రోత్సవాల సందర్భంగా పెద్దయెత్తున నిధులు దుర్వినియోగమయ్యామని పాలకవర్గంలోని పలువురు కౌన్సిలర్లు ఇచ్చిన ఫిర్యాదుమేరకు ఎసిబి విచారణ కొనసాగుతుండగానే, ఆస్తిపన్ను కోసం ఎల్‌ఆర్‌ఎస్ నార్మల్, వాయిస్, మేసేజ్‌ల కోసం పెద్దయెత్తున మున్సిపల్ ఆదాయానికి గండికొట్టడానికి ఓప్రధాన అధికారి తెరలేపినట్లు తెలుస్తుంది. మున్సిపల్ ఆస్తిపన్ను కోసం ఎల్‌ఆర్‌ఎస్ నార్మల్, వాయిస్ మేసేజ్‌లు సుమారు రూ.10లక్షల ఖర్చు అయ్యేదానిని రూ.26లక్షలకు మార్చినట్లు ఆరోపణలు వినబడుతున్నాయి. రూ.26 లక్షలలో ఓ విభాగంగా నుంచి రూ.12 లక్షలు, మరో విభాగం రూ.13 లక్షలు తీసుకోవడానికి బిల్లులు సిద్ధం చేసినట్లు సమాచారం. అందులో ఓవిభాగం నుంచి ఇప్పటికే రూ.12 లక్షలు చెల్లించినట్లు తెలుస్తుంది. మరోవిభాగంనుంచి రూ.13లక్షల బిల్లుల చెల్లించాలని చేసిన బిల్లు ప్రతిపాదనలను ఆ విభాగానికి పంపించగా ఆ అధికారి బిల్లు చెల్లించడానికి ఒప్పుకోవడం లేదని సమాచారం. దీంతో ఆ ప్రధాన అధికారి మరో విభాగం అధికారి మధ్య బిల్లు చెల్లింపువిషయంలో వార్‌నడుస్తున్నట్లు విశ్వసనీయవర్గాల సమాచారం. బిల్లులచెల్లింపు విషయాన్ని పాలకవర్గసమావేశంలోని ఎజెండాల్లోపెట్టి తీర్మానం చేసిన తర్వాత చెల్లించాల్సి ఉండగా ఆ అధికారి తనకు ఉన్న అధికారాన్ని అడ్డుపెట్టుకొని లక్షలోపు చొప్పున చెక్కులరూపంలో ఓవిభాగంనుంచి రూ.12 లక్షలు చెల్లించినట్లు సమాచారం. ఎల్‌ఆర్‌ఎస్ నార్మల్ మేసేజ్, వాయిస్ మేసేజ్‌ల పేరిట మున్సిపల్ ఆదాయానికి గండిపడుతున్నా పాలకవర్గం నోరు మెదపకపోవడం వెనుక అంతర్యమేమిటని పట్టణ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మున్సిపల్‌లో జరుగుతున్న అవినీతిపై ఎసిబి అధికారులచేత విచారణ చేయించాలని కాంగ్రెస్‌పార్టీకి చెందిన కౌన్సిలర్లు జిల్లా ఇన్‌చార్జి మంత్రికి, మున్సిపల్ పై అధికారులకు ఫిర్యాదుసైతం చేసినట్లు తెలుస్తుంది. మున్సిపల్‌లో జరుగుతున్న అవినీతిభాగోతంపై ఎవరు ఏమేరకు స్పందిస్తారో వేచి చూద్దాం మరి.! కాగా ఈ విషయమై మున్సిపల్ కమిషనర్ అశ్రిత్‌కుమార్‌ను వివరణ కోరగా ఎక్కడ అధికార దుర్వినియోగానికి పాల్పడడం లేదు. జిల్లా కలెక్టర్, పై అధికారుల ఆదేశాల మేరకే బిల్లులు చెల్లిస్తున్నామని తెలిపారు. ఎల్‌ఆర్‌ఎస్ ఆస్తిపన్ను చెల్లింపు కోసం మున్సిపల్ పై అధికారులు పబ్లిసిటీ చేయాలని ఆదేశించడంతోనే నార్మల్, వాయిస్ మేసేజ్‌లు పెట్టడంజరిగిందన్నారు. బిల్లుల చెల్లింపు కోసం పాలకవర్గంలో తీర్మానం చేయించలేదని చైర్మన్‌కు ఓరల్‌గా చెప్పామని పేర్కొన్నారు. మున్సిపాలిటీలో ఎలాంటి అవినీతికి తావులేదని ప్రభుత్వ నిబంధనల మేరకు బిల్లులు చెల్లించడం జరుగుతుందన్నారు.

## శ్రీపంచలింగేశ్వరాలయంలో కార్తీక దీపోత్సవం

**హాజరవుతున్న ఎంపి, ఎమ్మెల్యే, నాయకులు**

**మనూర్, నవంబరు 15, ప్రభాతవార్త:**

మండలపరిధిలోని బాదల్‌గామలో కొలువుండి నిత్యం భక్తులచే పూజలందుకుంటున్న శ్రీపంచలింగేశ్వర ఆలయంలో ఈనెల 18న కార్తీకదీపోత్సవం, మాసశివరాత్రి మహోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ బాధ్యులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం మాదిరిగా ఈ ఏడు సైతం ఆలయంలో కార్తీకదీపోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు తగు ఏర్పాటుచేసినట్లు ప్రకటించారు. దీపోత్సవ కార్యక్రమాలకు జహీరాబాద్ ఎంపి సురేష్‌కుమార్‌శెట్కార్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి, ఉమ్మడి మెదక్ జిల్లా ప్రణాళిక సంఘం మాజీ సభ్యులు నగేష్‌కుమార్ శెట్కార్‌లు కుటుంబసభ్యులతో మాజీ డిసిసి ప్రధానకార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి, డాక్టర్ శశిపటేల్‌చౌల్లి ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారన్నారు. సాయంత్రం 4గంటలకు ఆలయంలో రుద్రాభిషేకం, సాయంత్రం 6గంటలకు కార్తీకదీపోత్సవ కార్యక్రమాలు నిర్వహించనున్నామన్నారు. రాత్రి 8గంటల నుంచి సంగీత్‌దర్బార్‌కార్యక్రమం అధ్యక్షులు గుమ్మకుచెందిన పుండ్లిక్‌రావు పటేల్, ఉపాధ్యక్షులు గురునాథ్‌పటేల్‌ల ఆధ్వర్యంలో కళాకారులు మల్లయ్యస్వామి, సంజీవ్‌స్వామి, శివకుమార్, వినాయక్, జ్ఞానేశ్వర్, మోహన్ పాంచలి, మల్లికార్జున్, పవన్‌స్వామి, విశాల్, మానస, ఆదిత్య పాంచాలి కార్యక్రమాన్ని నిర్వహిస్తారన్నారు. కార్యక్రమంలో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని దైవకృపకు పాత్రులుకావాలని ఆలయ కమిటీబాధ్యులు సూచించారు.

## ఉప్పరిగూడెంలో సామూహిక సీమంతాలు

**చౌటకూరు, నవంబరు 15, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని ఉప్పరిగూడెంలో మహిళ, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో శనివారం సామూహిక సీమంతాలు నిర్వహించారు. గ్రామంలోని గర్భిణీ స్త్రీలను గుర్తించి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీమంతాలు చేశారు. చిరుధాన్యాలు, నూతన వస్త్రాలు అందచేసి శ్రీకాంత కార్యక్రమాలు సజావుగా నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త మౌనిక, ఏఎన్ఎం అనసూయ, ఆశా వర్కర్ భాగ్యలక్ష్మి, గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగుతో అధికలాభాలు



సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

**చిలిపిచెడ్, నవంబరు 15, ప్రభాతవార్త:**

72వ అఖిల భారత సహకార వారోత్సవాలు 2025లోభాగంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సోమక్కపేట ఆధ్వర్యంలో సహకార వారోత్సవాలు నిర్వహించడం జరిగింది. అదేవిధంగా డిసిసిబి వారి డిపాజిట్ సేకరణలో భాగంగా స్వర్ణ నిధి డిపాజిట్‌లో భాగంగా 444 రోజులకుగాను 7.75శాతం వడ్డి, సీనియర్ సిటిజన్స్‌కు 8.25 వస్తుందని డిసిసిబి మేనేజర్ అన్నారు. ప్రభుత్వం రూ.200 విలువ చేసే మొక్కను రూ.20 మాత్రమే రైతుకు సరఫరా చేస్తుందని, డ్రిప్‌సౌకర్యం ఉచితంగా కల్పిస్తున్నా మని మొక్కలునాటిన మూడు సంవత్సరాల వరకు ఆయిల్‌పామ్ పంటసాగులో అంతర్‌పంటలు పండించుకోవచ్చునని అన్నారు. ఒక్కసారి మొక్క నాటితే 30సంవత్సరాల వరకు సాగు చేసుకోవచ్చని రైతులకు సూచించారు. ఆయిల్‌పామ్‌పంటకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉందన్నారు. పంట అమ్ముకోవడానికి సిద్దిపేటలో కంపెనీ ఉందని, త్వరలోనే మెదక్‌లో కూడా వస్తుందని అన్నారు. దీనికిగాను ఒక మొక్క 213 రూపాయలలో 183 రూపాయలు సబ్సిడీ ఉందని కేవలం రైతు ఒక్కో మొక్కకు 20 రూపాయలు డిడి కడితే మొక్కలను అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ చైర్మన్ కె.రాంచంద్రారెడ్డి, జిల్లా సహకార అధికారి కరుణాకర్, సహకారశాఖ ఏఆర్ రాజకిరణ్, డిసిసిబి మేనేజర్ వేణుగోపాల్‌రెడ్డి, ఏఈఓ అనిత, ఆయిల్‌పామ్ డైరెక్టర్ రంగనాయకులు, సిఈఓ పోచయ్య, రైతులు పాల్గొన్నారు.

## హస్తల్‌పూర్ పాఠశాలలో ఇంద్రజాల ప్రదర్శన

**వెల్దుర్తి, నవంబరు 15, ప్రభాతవార్త:**

మండలంలోని హస్తల్‌పూర్ యుపిఎస్ ప్రభుత్వ పాఠశాలలో శనివారం ఇంద్రజాల ప్రదర్శనను కామేశ్వరరావు ఉపాధ్యాయులు నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులకు మూఢనమ్మకాలు, మంత్రతంత్రాలు నమ్మవద్దని ఇంద్రజాల ప్రదర్శన ద్వారా విద్యార్థినీవిద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు మోహన్‌రావు. ఉపాధ్యాయులతో పాటు విద్యార్థినీవిద్యార్థులు పాల్గొన్నారు.

## డిపాజిట్ల సేకరణ మాసోత్సవం..

**కంగ్టి, నవంబరు 15, ప్రభాతవార్త:**

జిల్లా సహకారబ్యాంకులో డిపాజిట్లసేకరణ మాసోత్సవం నిర్వహిస్తున్నట్లు సిర్గాపూర్ డిసిసి బ్యాంక్ మేనేజర్ ఎల్లం, ఫీల్డ్ ఆఫీసర్ గోపాల్ తెలిపారు. శనివారం కంగ్టి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంవద్ద రైతులతో సమావేశమై డిపాజిట్లసేకరణపై కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ బ్యాంకు ద్వారా వ్యవసాయ, వ్యవసాయేతర బ్యాంకు రుణాలు, ఇతర అన్నిరకాల రుణాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో స్థానిక సొసైటీ కార్యదర్శి రమేష్, డైరెక్టర్ కుపేందర్‌రెడ్డి, రైతులు ఉపేందర్‌రెడ్డి, ఉమాకాంత్, సంగన్న, సతీశ్‌లు తదితరులు ఉన్నారు.

## అన్నిరంగాలలో మున్సిపాలిటీ అభివృద్ధి

**-జోయాలుక్కాస్ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన కమిషనర్ బాలకృష్ణ**



మున్సిపల్ కమిషనర్‌ను సన్మానిస్తున్న సునీల్ పిఎస్

**గజ్వేల్, నవంబరు 15, ప్రభాతవార్త:**

అన్నిరంగాలలో గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధి చెందిందని గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణ పేర్కొన్నారు. శనివారం గజ్వేల్ పట్టణంలోని ముట్రాజ్‌పల్లి రోడ్డులో ఎస్.కన్వెన్షన్ హాల్‌లో ఏర్పాటుచేసిన జోయాలుక్కాస్ బిగ్ జూలెవరీ ఎగ్జిబిషన్‌ను ఆ సంస్థ రీజినల్ మేనేజర్ సునీల్ పిఎస్‌తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జోయాలుక్కాస్ బ్రాంచ్ మేనేజర్ లిగ్గేష్, మార్కెటింగ్ మేనేజర్ శ్రీనివాస్‌తోపాటు డిగ్రీ కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ భవాని తదితరులు పాల్గొన్నారు.

## సర్వీస్ రోడ్డు సమస్యను పరిష్కరించాలి

**-నవభారత్ నిర్మాణ్ యువసేన వ్యవస్థాపకులు శ్రీధర్**



కొల్లూరు సర్వీసు రోడ్డుపై వాహనాల రద్దీ దృశ్యం

**రామచంద్రాపురం, నవంబరు 15, ప్రభాతవార్త:**

తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని కొల్లూరు ఔటర్ రింగ్ రోడ్డు ఎక్సిట్ నంబరు2 వద్ద ఉన్న సర్వీసు రోడ్డు సమస్యను పరిష్కరించాలని నవభారత్ నిర్మాణ్ యువసేన వ్యవస్థాపకులు మెట్టు శ్రీధర్ డిమాండ్ చేశారు. శనివారం మెట్టు శ్రీధర్ మాట్లాడుతూ నిత్యం లక్షలాదిమంది ఉద్యోగులు, ప్రజలు ఈరోడ్డు గుండా తిరిగాడుతుంటారని గుర్తుచేశారు. సర్వీస్‌రోడ్డు, రైల్వే ఓవర్‌బ్రిడ్జి పనులు నత్తనడకన కొనసాగుతుండటంతో ప్రజలు నిత్యం పాట్లుపడాల్సిన దుస్థితి దాపురించిందని ఆందోళన వ్యక్తంచేశారు. రోడ్డుపై రద్దీ అధికంగా ఉండటంతో సమాయానికి కార్యాలయాలకు చేరుకోలేక యాజమాన్యాలతో ఇబ్బందులకు గురికావాల్సి వస్తోందని, వాహనాలు తరుచూ మరమ్మతులకు గురవుతున్నాయని విచారం వ్యక్తంచేశారు. సంబంధిత అధికారులు, పాలకులు స్పందించి సర్వీస్ రోడ్డు పనులను త్వరితగతిన పూర్తయ్యేలా చొరవ తీసుకోవాలని మెటఉ్టు శ్రీధర్ సూచించారు.

## అథ్లెటిక్స్ జట్టుకు మేనేజర్‌గా భారతి

**పెద్దశంకరంపేట, నవంబరు 15, ప్రభాతవార్త:**

ఈనెల 15 నుండి 17వ తేదీ వరకు పాఠశాల క్రీడా సమాఖ్య తెలంగాణ ఆధ్వర్యంలో జింఖానా గ్రౌండ్ సికింద్రాబాద్‌లో జరగనున్న రాష్ట్రస్థాయి 14 సంవత్సరాల లోపు బాలబాలికల అథ్లెటిక్స్ పోటీలకు ఉమ్మడి మెదక్ జిల్లా జట్టుకు మేనేజర్‌గా భారతి ఎంపికయ్యారు. ఈమె పెద్ద శంకరంపేటలోని జిల్లాపరిషత్ బాలికల ఉన్నతపాఠశాల పిడిగా విధులు నిర్వహిస్తున్నారు.

## రాజీమార్గంలో కేసులకు పరిష్కారం

**-జోగిపేట మున్సిఫ్‌కోర్టు మెజిస్ట్రేట్ మహ్మద్ అసదుల్లా షరీఫ్**

**జోగిపేట, నవంబరు 15, ప్రభాతవార్త:**

తప్పనిసరి పరిస్థితుల్లో కేసులదాకా వెళ్లి కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయం వృథా చేసుకునేకంటే ఇరువర్గాలు రాజీపడి సమన్వయంతో కేసులను పరిష్కరించుకోవాలని జోగిపేట మున్సిఫ్‌కోర్టు మెజిస్ట్రేట్ మహ్మద్ అసదుల్లా షరీఫ్ అన్నారు. శుక్రవారంనా జోగిపేట కోర్టులో ప్రత్యేక లోక్‌అదాలత్ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షణికావేశంలో తప్పులుచేసి కోర్టులచుట్టూతిరుగుతూ ఇబ్బందులు పడేకంటే రాజీమార్గంలో కేసులు పరిష్కరించుకోవాలని సూచించారు. ఇందులో 182 కేసులను పరిష్కరించారు. ఇందులో ఏపిపి స్వాతిగౌడ్, బార్ ప్రెసిడెంట్, చంద్రారెడ్డి, న్యాయవాదులు కరీం, వర్మ, లింగమయ్య, నవీన్, సాయి, జోగిపేట సిఐ అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిని చంపిన కసాయి తనయుడు



గోపమ్మ శవాన్ని పరిశీలిస్తున్న ఎస్ఐ నరేష్ దృశ్యం

**జహీరాబాద్, నవంబరు 15, ప్రభాతవార్త:**

ఇంటికి సంబంధించిన డబ్బుల విషయంలో కుటుంబ సభ్యుల మధ్య జరిగిన గొడవలో క్షణికావేశంలో కన్నతల్లిని కొడుకు తోసేయడంతో తల్లి మృతిచెందిన సంఘటన సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం కోహిర్ మండలలోని బడెంపేట గ్రామంలో శుక్రవారంరాత్రి చోటు చేసుకుంది. కోహిర్ ఎస్ఐ నరేష్ కథనం ప్రకారం... గ్రామానికి చెందిన బాలరాజు, భార్య అనిత, తల్లి గోపెమ్మలు డబ్బుల విషయమై ఇంట్లో గొడవపడుతుండగా బాలరాజు డబ్బుల విషయంలో భార్య అనితను కొట్టడానికి ప్రయత్నించగా భార్య తప్పించుకు ఇంటినుంచి బయటకు జారుకోగా అదేతరుణంలో తల్లి గోపమ్మను చూసిన తనయుడు బాలరాజు దీనంతటికి నీవేకారణం అంటూ తల్లిని క్షణికావేశంలో నెట్టేయడంతో తల్లి గోపమ్మ అటుగా ఉన్న మంచానికి తగిలి అక్కడికక్కడే మృతి చెందిందన్నారు. హైదరాబాద్‌లో ఉంటున్న గోపమ్మ చిన్నకుమారుడు పాండుకు విషయం తెలిసి గ్రామానికి చేరుకుని డయల్ 100 ద్వారా పోలీసులకు సమాచారం అందించాడన్నారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నరేష్ వివరించారు.